బాలకృష్ణను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

బీఆర్ఎస్ యువజన నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రాజాపేట, మార్చి 22 : ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ మెడిసిటీ దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకుడు మోత్కుపల్లి బాలకృష్ణను మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆమె వెంట బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, మన్నె ప్రభాకర్, వరిమడ్ల బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

26న ఆత్మకూరు(ఎం) అంగడి వేలం

ఆత్మకూరు(ఎం), మార్చి 22 : మండల కేంద్రంలోని బక్క మల్లయ్యకుంటలో ప్రతి సోమవారం జరిగే అంగడిని ఈ నెల 26న గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు ఎంపీఓ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వ్యాపారులు 26వ తేదీ లోపు దరఖాస్తులను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందించాలన్నారు.

రాజపేట పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్ అరెస్టయిన బీఆర్ఎస్‌వీ నాయకులు

బీబీనగర్ : బీఆర్ఎస్‌వీ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు : బీఆర్ఎస్‌వీ

- అసెంబ్లీ ముట్టడికి తరలకుండా బీఆర్ఎస్, బీఆర్ఎస్‌వీ నాయకుల అరెస్ట్

రాజాపేట మార్చి 22 : అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనకుండా మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శనివారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలపడానికి వెళ్తున్న నాయకులను అరెస్టు చేయడం తగదన్నారు. అక్రమ అరెస్టులు ప్రజాసామికమని, ఇలా నిర్బంధించడమే ప్రజాపాలనకు నిదర్శనమా అని ప్రశ్నించారు.

మోత్కూరు : మండలంలో బీఆర్ఎస్‌వీ నాయకులు జంగ శివ, పబ్బు ప్రవీణ్, జిట్ట సాయికుమార్, మల్లికార్జున్, సాగర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరన్నారు.

ఆలేరు టౌన్ : పట్టణంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు అయిలి కృష్ణ గౌడ్, నాయకులు జింకల రామకృష్ణ, కోనాపురం నాగరాజు, నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ బాల రాజు, బాసాని ప్రశాంత్, ఎండీ జమాల్, టింకును అరెస్టు చేశారు.

బీబీనగర్ : మండలంలో బీఆర్ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్, భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండీ మున్నా, మండలాధ్యక్షుడు పచ్చిమట్ల వంశీగౌడ్‌ను అరెస్ట్ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు.

చౌటుప్పల్ : పట్టణంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు మలిగే బాలకృష్ణ, నాయకులు కామిశెట్టి మణి, గంగాదేవి శివ, ఊదరి రాకేశ్, ఎండీ అత్తును అరెస్టు చేశారు.

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీశైలం, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేశ్, గుజ్జుల సంజీవరెడ్డి, నల్ల మహేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

రామన్నపేటలో బీఆర్ఎస్, సీపీఐ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

మోత్కూరు పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్‌వీ నాయకులు

జంగంపల్లిలో జాగ మాయం!

- తన పేరుపై నమోదు చేసుకున్న కారోబార్ నెనరయ్య
- కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి
- విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు : కలెక్టర్

12 ఎకరాల్లో 9 మంది రైతుల పేర్లు మార్పు

యాదగిరిగుట్టలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

యాదగిరిగుట్ట, మార్చి 22 : పహాణి, ధరణిలో 9 మంది రైతుల పేర్లు తారుమారు చేసి దాదాపుగా 12 ఎకరాల భూమిని కారోబార్ మాయం చేసిన ఘటన ఇటీవల కలెక్టర్‌కు బాధితులు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. ఆర్డీఓ నేతృత్వంలో విచారణ సాగుతున్న నేపథ్యంలో కారోబారే ఇందంతా చేశాడా ? బాధితుల సంఖ్య పెరుగనుందా ? అన్న ప్రశ్నకు సమాధానం త్వరలో దొరకనుంది. కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేపట్టిన ఆర్డీఓ తుది నివేదికను కలెక్టర్‌ను సమర్పించనున్నారు. అనంతరం కలెక్టర్ చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నారు.

మండలంలోని జంగంపల్లికి చెందిన కారోబార్ శివరాత్రి నెహ్రూ అలియాస్ నెనరయ్య 9 మంది రైతుల పేర్లను భూమి పహాణీలో తొలగించి తన పేరును ఎక్కించుకున్నాడు. ధరణిలో సైతం రైతుల పేర్లు తొలగించి తన పేరు నమోదు చేసుకున్నాడు. అసలు కారోబార్‌కు సహకరించిన రెవెన్యూ అధికారి ఎవరు? ఇంకా ఎంతమంది బాధిత రైతులున్నారు? వంటి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. ఇదిలా ఉండగా కారోబార్ నెనరయ్య.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాత్రి దానయ్యకు స్వయానా తమ్ముడే కావడం గమనార్హం.

పహణీలో పేర్లు లేకపోవడంతో..

పహణీలో తమ పేర్లు లేకపోవడంతో ఆందోళన చెందిన రైతులు ఈ నెల 17న గ్రీవెన్స్‌లో కలెక్టర్ హనుమంతరావుకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టాలని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించడంతో ఆర్డీఓ కృష్ణారెడ్డి నేతృత్వంలో విచారణ వేగవంతం చేశారు. ప్రాథమిక విచారణలో భాగంగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. జంగంపల్లి గ్రామ కారోబార్‌గా పని చేస్తున్న నెనరయ్య అదే గ్రామానికి చెందిన పలువురు రైతుల నుంచి పలు కారణాలు చెప్తూ పట్టాదారు పాసు పుస్తకాలు సేకరించాడు. వారికి తెలియకుండానే భూ రికార్డు పహణీలో వారి పేర్ల స్థానంలో తన పేరును ఎక్కించుకున్నాడు. అనంతరం వారి పేర్లను ధరణిలో కూడా తొలగించి నెనరయ్య పేరు యాడ్ చేశాడు. ఇలా గ్రామంలోని సర్వే నంబర్ 393లో పారునంది బాలయ్య పేరిట గల 0.34 ఎకరాలు, 393/1లో పారునంది బాలయ్య పేరిట 0.34 ఎకరాలు భూమి ఉండగా వారి పేర్ల పక్కనే తన పేరు నమోదు చేసుకున్నాడు. దీంతో పాటు సర్వేనంబర్ 396 లో 0.35 ఎకరం, సర్వే నంబర్ 393లో మరో 0.34 ఎకరాలు భూమి ఉన్నట్లుగా నమోదు చేసుకున్నాడు. 395లో జువ్వగాని సత్తయ్య పేరిట గల 1.23 ఎకరాలు, 395లో జువ్వగాని రాములు పేరిట గల 1.23 ఎకరాలు, 395లో అముదాల శ్రీరాములు పేరిట 0.30 ఎకరాలు, సర్వేనంబర్ 319లో గడిడి పెంటమ్మ పేరిట 2 ఎకరాలు, సర్వే నంబర్ 18/5లో శివరాత్రి నర్సయ్య పేరిట 1 ఎకరం, 393లో గుంటి ముత్తయ్య పేరిట గల 0.34 ఎకరాలు పహణీ రికార్డులో వీరి పేర్ల స్థానంలో నెనరయ్య పేరును ఎక్కించుకుని ధరణి రికార్డుల్లో సైతం తారుమారు చేశాడు. దీంతోపాటు 2008లో సర్వే నంబర్ 395లో 3.36 ఎకరాల దేవస్థాన భూమిని ధరణిలో తన పేరిట నమోదు చేశాడు. సర్వే నంబర్‌లోని 393/2లో గుంటి నాగరాజుకు చెందిన 0.34 ఎకరాల భూమిలో చెట్లను నరికి విక్రయానికి పాల్పడ్డాడు. దీంతో అడ్డుకున్న రైతు నాగరాజుకు ఈ భూమిని కొనుగోలు చేశానని బెదిరించడంతో ఇతర బాధిత రైతులతో కలిసి కలెక్టర్‌కు పిర్యాదు చేశాడు. దీంతో నెనరయ్య బాగోతం బట్టబయలైంది. మొత్తం సుమారు 9 మంది రైతులకు సంబంధించిన 12 ఎకరాల భూమిని మాయం చేశాడని ప్రాథమిక విచారణలో తేలింది.

జంగంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి తమ్ముడే

ఆరోపణలు ఎదుర్కొంటున్న కారోబార్ నెనరయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివరాత్రి దానయ్యకు తమ్ముడేనని ఆ గ్రామానికి చెందిన రైతులు అంటున్నారు. అధికార పార్టీ అండదండలతో తమకు అన్యాయం జరుగుతుందేమోనని బాధిత రైతులు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కలిసి సమస్యను విన్నవించారు. నిందితుడు నెనరయ్యకు కాంగ్రెస్ పార్టీతో సంబంధాలు ఉండటంతో తమకు అన్యాయం చేయొద్దని ఎమ్మెల్యేను వేడుకున్నారు. గతంలో జంగంపల్లి గ్రామంలో లేని ఇండ్లను ఉన్నట్లుగా రికార్డుల్లో సృష్టించి ఆస్తి పన్ను ధృవీకరించినట్లు తేలడంతో 2019లో నెనరయ్య సస్పెన్షన్‌కు కూడా గురయ్యాడు.

ఎంతటివారైనా ఊపేక్షించేది లేదు : కలెక్టర్ హనుమంతరావు

జంగపల్లికి చెందిన పలువురు రైతుల నుంచి తనకు ఫిర్యాదు అందిందని, వెంటనే విచారణకు ఆదేశించినట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. యాదగిరిగుట్ట తాసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన రికార్డులను పరిశీలించారు. ధరణిపై డీటీతో సమీక్ష నిర్వహించారు. ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయ పాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల సర్వేయర్ వద్ద దరఖాస్తులు, కోర్టు రిజిస్టర్‌ను పరిశీలించి, కుల ధ్రువీకరణ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సేవలను వెంటనే పరిష్కరించాలన్నారు. జంగపల్లి భూములకు సంబంధించిన వ్యవహారంపై ఆర్డీఓ విచారణ సాగుతున్నదని, లోతైన విచారణ చేపట్టాలని ఇందులో ఎవరెవరి పాత్ర ఉందో సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. రికార్డు అసిస్టెంట్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలను జారీ చేసినట్లు పేర్కొన్నారు. నివేదిక రాగానే దోషులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

మోస్తరు వర్షం

భువనగిరి కలెక్టరేట్, మార్చి 22 : జిల్లాలోని పలు మండలాల్లో శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు మోస్తరు వర్షం కురిసింది. దీంతో జిల్లాలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. భువనగిరిలో అత్యధికంగా 29మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా సంస్థాన్‌నారాయణపూరంలో 0.8మిల్లిమీటర్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు. యాదగిరిగుట్టలో 23.8, బొమ్మలరామారంలో 23.3, మోటకొండూరులో 20, రాజాపేట పాముకుంట్లలో 17.3, తుర్కపల్లి(ఎం)లో 16.3, ఆలేరు శారాజీపేటలో 13.5, బీబీనగర్ 10.5, ఆత్మకూరు(ఎం)7.8, వలిగొండ 5, చౌటుప్పల్ 4.5, అడ్డగూడూరు 4.3, గుండాల 3.8, భూదాన్‌పోచంపల్లి 2.5, మోత్కూరు బుజిలాపురంలో 2.3, రామన్నపేట 1.3 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది.

వ్యవసాయ యాంత్రీకరణను వినియోగించుకోవాలి : రమాదేవి

మోటకొండూర్, మార్చి 22 : మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యాంత్రీకరణ పథకం ద్వారా సబ్సిడీపై వచ్చే పరికరాలను రైతులు వినియోగించుకోవాలని ఏఓ రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 40 శాతం సబ్సిడీతో మంజూరైన పరికరాల కోసం ఈనెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, దరఖాస్తులను వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇవ్వాలని చెప్పారు.

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

సంస్థాన్ నారాయణపురం : వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఐదు బ్యాటరీ స్ప్రేయర్స్, 5 పవర్ స్ప్రేయర్స్, మూడు రోటా వేటర్స్, రెండు డిస్కుహారో, ఒక బ్రష్ కటర్ పరికరాలను 40శాతం సబ్సిడీతో అందజేస్తున్నట్లు ఏఓ వర్షితారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ నెల 25వ తేదీ లోపు పట్టాదార్ పాస్‌బుక్‌కు ఆధార్ కార్డు జతచేసి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందించాలని సూచించారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సుమలత

బొమ్మలరామారం, మార్చి 22 :మండలంలోని యావాపూర్ గ్రామంలో నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, బొమ్మలరామారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న మెగా మెడికల్, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి సుమలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందుల అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

రాజాపేట : మండలంలోని రఘునాథపురంలో హైదరాబాద్‌లోని ఉప్పల్ అభయ మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 344 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వల్లందాస్ మహేశ్, ప్రజ్వల, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి బాలరాజు, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, కటకం వెంకటేశం, శ్రీనివాస్, భాస్కర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని మక్తా అనంతారం గ్రామంలోని ఎంపీపీఎస్ ఆవరణలో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్లు భగవాన్, అజిత్, నవీన్‌భాష, బి కారుణ్య, అనిల్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

24గంటల వైద్య సదుపాయం కల్పించాలి : సీపీఎం

రామన్నపేట, మార్చి 22 : మండలంలోని ఇంద్రపాలనగరం ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలని సీపీఎం మండల నాయకుడు మీర్ ఖాజా అన్నారు. మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామంలో శనివారం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కరపత్రం ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గన్నెబోయిన శ్రీనివాస్, సహాయకార్యదర్శి కొంగరి నర్సింహ, నాయకులు రమేశ్, అశోక్, జానాచారి, మల్లేశం, శేఖర్, శ్రీనివాస్, నర్సింహ పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమాన్ని మరిచిన సీఎం రేవంత్ : జయరాములుగౌడ్

ఆత్మకూరు(ఎం)లో మాట్లాడుతున్న కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాములుగౌడ్

ఆత్మకూరు(ఎం), మార్చి 22 : ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి గీతకార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతానని వాగ్దానం చేసి రెండ్రోజుల క్రితం అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో కేవలం రూ.68 కోట్లు గీత కార్మికుల సంక్షేమం కోసం విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం వారిని మోసం చేయడమేనని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గీత కార్మికుల సేఫ్టీ కిట్ల కోసమే రూ.200 కోట్లు అవసరమని, సరిపడా నిధులు కేటాయించకుండా వృత్తి దారులందరికీ ఎలా ఇస్తారని, ప్రమాదాలను ఎలా నివారిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల గౌరవాధ్యక్షుడు గడ్డం దశరథగౌడ్, మండలాధ్యక్షుడు రంగ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పంజాల నర్సయ్య, గుండెగాని అయిలయ్య, తాళ్లపల్లి అంజయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న ర్యాకల శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, మార్చి 22 : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివాస్ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో నాయకులు వరిగంటి రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు బాలరాజు, రాంపల్లి మల్లేశ్, వరిగంటి కృష్ణ, నాగరాజు, పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి : కిష్టయ్య

మాట్లాడుతున్న జీపీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు కిష్టయ్య

ఆత్మకూరు(ఎం), మార్చి 22 : గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీపీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు కూరెళ్ల కిష్టయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం బకాయి వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నోముల స్వామిగౌడ్, యాదయ్య, శ్రీను, లక్ష్మయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

యువత పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి : ఎస్ఐ రజనీకర్

బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్ఐ కె. రజనీకర్

ఆలేరు టౌన్, మార్చి 22 : సాంకేతిక సమాజంలో యువత పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని ఎస్ఐ కె. రజనీకర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రీడా ఉత్సవాల్లో ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేశ్, రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు నరేంద్ర స్వామి, కళాశాల కరస్పాండెంట్ ప్రభాకరాచారి, ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ బాల లక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోతుల దాడిలో మహిళ లకు తీవ్ర గాయాలు

వలిగొండ, మార్చి 22 : మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం కోతులు దాడిలో మహిళ తీవ్రంగా గాయపడింది. గ్రామానికి చెందిన కునుకూరి బాలమ్మ ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో ఉండగా కోతులు ఎగబడి దాడిచేసినట్లు తెలిపింది. గ్రామంలో కోతుల బెడదను నివారించాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెరుగైన సేవలే లక్ష్యం

- టోల్ ప్లాజా ప్రాజెక్ట్ హెడ్ తేజోనిధి

బీబీనగర్, మార్చి 22 : తక్షణ స్పందన సమర్థ సేవలే టోల్ ప్లాజా లక్ష్యమని ప్రాజెక్ట్ హెడ్ తేజోనిధి అన్నారు. జాతీయ రహదారిపై ప్ర మాదాలు జరిగిన సమయంలో సరైన సమయానికి ఆరోగ్య, వైద్య సేవ లు అందించాలనే లక్ష్యంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ సంయుక్తంగా మండలంలోని గూ దూరు టోల్ ప్లాజా వద్ద సిబ్బందికి శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా టోల్ సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనా సామర్థ్యం పెరుగుతుందని, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాథమిక వైద్య సాయం, సీపీఆర్ వంటి కీలక సేవలు అందించగలుగుతారన్నారు. అనంతరం టోల్ ప్లాజా ఆవరణలో మొక్కలు నాటారు. హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ సభ్యుడు నటరాజ్, టోల్ మేనేజర్ సుధీర్, రూట్ మేనేజర్ రాకేశ్ గౌడ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో జీవాలు మృతి

వలిగొండ, మార్చి 22 : మండలంలోని మాందాపురం గ్రామానికి చెందిన రైతు ఆవుల రామ్మూర్తి తన వ్యవసాయ బావి వద్ద శుక్రవారం రాత్రి కొట్టంలో రెండు గొర్లు, ఒక లేగ, గేదె దూడను కట్టేసి ఇంటికెళ్లాడు. శనివారం ఉదయం వచ్చి చూసే వరకు విద్యుత్ వైరు తగిలి 4 జీవాలు మృతి చెంది ఉన్నాయి. వీటి విలువ రూ.50 వేలు ఉంటుందని రైతు తెలిపారు.

పశుగ్రాసానికి మూడింతలు పెరిగిన ధర

గడ్డిని కొనుగోలు చేసి తీసుకెళ్తున్న రైతు

ఆత్మకూరు(ఎం), మార్చి 22 : సాగు నీరు లేక పంటలు ఎండిపోవడంతో పశుగ్రాసానికి మూడింతలు ధరలు పెరిగాయి. పశుగ్రాసం కొరత ఏర్పడడంతో గతేడాది కంటే ధరలు విపరీతంగా పెరిగాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. గతేడాది ఒక్క గడ్డి కట్ట కేవలం రూ.50 ఉండగా, ఈసారి రూ.160కి కొనుగోలు చేస్తున్నామని మండలంలోని వివిధ గ్రామాల రైతులు అంటున్నారు. ఎండిన వరిపంటలను పశువులు, మేకలకు మార్చడంతోనే పశుగ్రాసం కొరత ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్హులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

ఆలేరురూరల్, మార్చి 22 : మండలంలోని కొలనుపాక గ్రామంలో గల సర్వే నంబర్-8లో గల రెండెకరాల ప్రభుత్వ భూమిని అర్హులైన నిరుపేదలకు కేటాయించి ఇండ్లు నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్, నాయకులు చౌడబోయిన పరశురాములు, పోన్నబోయిన రవి, పోతు ప్రవీణ్, తెడ్డు ఆంజనేయులు ఉన్నారు.

విద్యార్థి సమస్యల పరిష్కారానికి పోరాడాలి : పీవైఎల్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 22 : విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం విద్యార్థులు సమర శీల పోరాటాలు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్ధేశ్వర్ అన్నారు. పట్టణ కేంద్రంలో పీవైఎల్ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ వర్ధంతి సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 29న భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే భగత్‌సింగ్ వర్ధంతి సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్, పీవైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి : గణపతి

సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డ్ జీఎం ఆర్.గణపతి

బొమ్మలరామారం, మార్చి 22 : మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడం ద్వారా సమాజంలో మార్పు సాధించవచ్చని నాబార్డ్ బ్యాంక్ జీఎం ఆర్.గణపతి అన్నారు. మండలంలోని సోలిపేట గ్రామంలో గ్రామీణ మహిళా మండలి అధ్యక్షురాలు విజయలక్ష్మి, ధీశాలి రైతు మహిళా ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా రైతులను సన్మానించారు. మహిళా రైతులకు సోలార్ యూనిట్లు, ఆయిల్ మిల్లులు, గోదాముల నిర్మాణానికి సబ్సిడీతో రుణాలను అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం వినయ్‌కుమార్, సత్యనారాయణ, ధీశాలి మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ సుజాత, సీఈఓ హరిలాల్, చంద్రకళ, పార్వతి, పద్మ, కిసాన్‌వాస్ యాప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చేనేత రుణమాఫీ అమలు చేయాలని వినతి

జౌళీ శాఖ జిల్లా అధికారికి వినతిపత్రం అందిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

రాజాపేట, మార్చి 22 : చేనేత రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరుతూ జౌళీ శాఖ జిల్లా అధికారికి శనివారం రాజాపేట మండల పద్మశాలి సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. త్రిఫ్ట్ పథకానికి సంబంధించి